సోషలిజం వైపు అడుగులు వేయండి
సీపీఐ మండల కార్యదర్శి దేముడు బాబు

విశాలాంధ్ర - కె.కోటపాడు: సోషలిస్ట్ విధానాలు సమ సమాజానికి మూల స్తంభాలని, ఎక్కడైతే కార్మిక కర్షకుల శ్రమ గుర్తించబడుతుందో అక్కడ అభివృద్ధికి బాటలు వేస్తుందని సీపీఐ మండల కార్యదర్శి గోర్లె దేవుడుబాబు అన్నారు. సోమవారం ప్రపంచ సోషలిస్టు విప్లవ దినోత్సవం సందర్భంగా స్థానిక భవన నిర్మాణ కార్మికులతో మాట్లాడారు. సోవియట్ విప్లవం నూతన సమాజానికి నాంది పలికిందని, దోపిడీ నుంచి విముక్తి కల్పిస్తూ శ్రామిక పీడిత ప్రజలలో ఆశను విశ్వాసాన్ని కలిగించిందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయినా నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో మనమంతా తిరోగమనం వైపు వెళ్లే దుస్థితి వచ్చిందన్నారు.

మద్యం షాపును తొలగించాలి
సీపీఐ నేత దొరబాబు

విశాలాంధ్ర - కశింకోట: మండల కేంద్రం మెయిన్ బజారులో (ఎన్‌టీఆర్ స్టేజి ప్రక్కన) ప్రభుత్వ మద్యం దుకాణం తొలగించాలని సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు ఫిర్యాదు చేశారు. నిత్యం జనసంచారంతో రద్దీగా ఉన్న బజారులో మద్యం దుకాణం ఏర్పాటు చేయటంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు. అసౌకర్యాలకు, అల్లర్లకు కారణం కాబోతున్న ప్రభుత్వ మద్యం దుకాణాన్ని తొలగించాలని కోరారు. స్పందించిన కలెక్టర్ బెవరేజి కార్పొరేషన్ డీఎంకి తక్షణమే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

శ్రమదానంతో మట్టిరోడ్డు పనులు

విశాలాంధ్ర - అనంతగిరి: కనీస రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న గిరిజనులు శ్రమ ధానంతో రహదారి మట్టి పనులు చేసుకున్నారు. సోమవారం గిరిజనులు 600 మీటర్ల దూరం పనులు చేశారు. అయితే రాచకిలం గ్రామానికి చేరాలంటే వినకోట మెయిన్ రోడ్డు నుండి గ్రామం వరకు కొండ కోనల నడుమ దట్టమైన అటవీ ప్రాంతం మీదుగా సుమారు 10 కిలో మీటర్లు కాలినడకన వెళ్ళవలసి వస్తుంది. రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేకసార్లు వినూత్న రీతిలో నిరసన కార్యక్రమాలు చేపట్టినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్డు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ జమరాజు, గ్రామస్తులు రాజు. గంగమ్మ, కొండబాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీపీసీ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - పరవాడ: ఎన్టీపీసీ 48వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సింహాద్రి ఎన్టీపీసీలో సోమవారం నిర్వహించారు. చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) గిరీష్ చంద్ర చౌక్సే ముఖ్య అతిథిగా పాల్గొని సంస్థ పరిపాలనా భవనం వద్ద ఎన్టీపీసీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తిలో మెరుగైన పనితీరును ప్రదర్శిస్తూ భద్రతలో పలు అవార్డులు సొంతం చేసుకుందన్నారు. ఈ వేడుకల్లో భాగంగా వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేసారు. కార్యక్రమంలో సంస్థ జీఎంలు, అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, సీఐఎస్ఎఫ్ జవాన్లు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పొగరహిత సమాజమే ప్రధాని ధ్యేయం

విశాలాంధ్ర - నాతవరం: మండలంలో వైబి.అగ్రహారం పంచాయతీ శివారు మాసయ్య పేట గ్రామంలో ఉచిత గ్యాస్ పొయ్యిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఎల్.విక్రమ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా పేదలకు ఉచితంగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్ పొయ్యితో పాటు సిలెండర్ కూడా ఇస్తుందన్నారు. ఇప్పటివరకు ఎటువంటి గ్యాస్ కనెక్షన్ పొందలేని వాళ్ళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోలుపర్తి సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రజకుల భూములకు నష్టపరిహారం చెల్లించాలి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో రాజయ్యపేటలో రజకుల భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ రజక సంఘం అధ్యక్షులు పిడిమి వీరన్న ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘ నాయకులు మాట్లాడుతూ రాజయ్యపేట గ్రామంలో 1962 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం సర్వేనెం 289/2రులో 9 మంది రజక కుటుంబాలకు 7 ఎకరాల భూమి ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు ప్రభుత్వం ఎపిఐఐసి ద్వారా వైజాగ్ చెన్నై ఇండ్రస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుకు ఈ భూములు సేకరిస్తున్నారని అన్నారు. తక్షణమే సర్వేనెం 289/2 రు భూమిని సర్వే చేయించి ఆ భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహశీల్దార్ సుబ్రహ్మణ్య శాస్త్రికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.అప్పలరాజు, రజక సంఘ నాయకులు పొన్నాడ వీర్రాజు, గంగా కృష్ణ, పొన్నాడ నాగరాజు, పిడిమి చినతల్లి, పొన్నాడ కొండమ్మ, పొన్నాడ అప్పలనర్స, పొన్నాడ మంగ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో ఎస్ఐబీ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్(ఏయూఎస్ఐబీ) నూతన బ్యాచ్ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పీవీ జీడీ ప్రసాదరెడ్డి మాట్లాడుతూ అసాధ్యాలను సునాధ్యం చేసే తరం ఇతర వైఫల్యాలను చూసి భయపడ కండని విద్యార్థులకు సూచించారు. ప్రయత్నాలను మానవద్దని, భవిష్యత్తులను నిర్మించుకునే విలువైన కాలంలో ఈ ఐదు సంవత్సరాలు నిలుస్తున్నాయనే విషయం మరువరాదన్నారు. ప్రతీ వ్యక్తి జీవితాన్ని అతని కేరక్టర్, యాటిట్యూడ్ ఎంతో ప్రభావితం చేస్తాయన్నారు. ఐఐఎం విశాఖపట్నం సంచాలకులు ఆచార్య ఎం. చందశేఖర్ మాట్లాడుతూ విలువైన కాలాన్ని విద్యపై వెచ్చిస్తే, మెరుగైన భవిష్యత్తును సాధించడం వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నేటివ్ అరకు కాఫీ వ్యవస్థాపకులు రామ్ కుమార్ వర్మ, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఏయూ ఎస్ఐబీ ఏవో డాక్టర్ సారాబంది, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మోడీ జీ... వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపండి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: ప్రధాని పర్యటన సందర్భంగా జరుగు కార్యక్రమాలపై పోరాట కమిటీ ఆధ్వర్యంలో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని ఆపండి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. 11వ తేదీన ఉద్యోగులందరూ మాస్ క్యాజువల్ లీవ్ పెట్టాలని పోరాట కమిటీ తీర్మానించింది. ఈ నెల 9వ తేదీ కూర్మం పాలెం నుంచి జీవీఎంసీ వరకు జరిగే స్కూటర్ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 11వ తేదీ దీక్షా శిబిరంలో ఉక్కు కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులతో పాల్గొనాలని తీర్మానించారు. పోరాట కమిటీ సమావేశంలో డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జి.అయోధ్యరామ్, కె.సత్యనారాయణరావు, వరసాల శ్రీనివాసరావు, వెల్లా రామోహన్ కుమార్, జి.గణపతి రెడ్డి, వై.మస్తాన్ అప్ప, పరంధామయ్య, సురేష్ బాబు, అప్పలరాజు, మహాలక్ష్మి నాయుడు, జె.రామకృష్ణ, డివి రమణ రెడ్డి, డొక్కా నరసింహారావు, కరణం సత్యారావు, విట్ట రెడ్డి, రామ్ కుమార్, తాటికొండ జగదీష్, డేవిడ్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతల ఇంటికే పౌష్టికాహారం
కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: అంగన్వాడీ కేంద్రాలకు రాలేకపోయిన గర్భిణీలు, బాలింతలకు వారి ఇంటికే పౌష్టికాహారం పంపించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడారు. సచివాలయాలలో మహిళా పోలీస్ పాత్ర చాలా ముఖ్యమైనదని, అంగన్వాడి సూపర్ వైజర్లు, ఆయాలు, హెల్పర్లకు సహకరించాలని సూచించారు. బరువు, ఎత్తు తక్కువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. ఆరు నెలల నుండి 36 నెలల పిల్లలకు తప్పనిసరిగా పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాత, శిశు మరణాల నివారణలో మహిళా పోలీస్ పాత్ర కీల కమన్నారు. ఎం.డి.యు. వాహనాల ద్వారా అంగన్వాడీ కేంద్రాలకు రేషన్ సరఫరా చేయాలని అన్నారు.

ఐదుగురు డీలర్లపై చర్యలు

సమస్యలపై ఆరా తీసిన కలెక్టర్ పలువురు సుపర్వైజర్లు, సీడీపీఓలు అందజేసిన వివరాల మేరకు ఆయా కేంద్రాలకు రేషన్ సరుకులు సకాలంలో అందించకపోవటం, బయో మెట్రిక్ తీసుకొని సరుకులు సరఫరా చేయకపో వటం పట్ల అసంతృప్తి వ్యక్తపరుస్తూ సంబంధిత ఐదుగురు డీలర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఈ సమావేశంలో పాడేరు నియోజక వర్గం పరిధిలోని పాడేరు, జికే వీధి, కొయ్యూరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాల ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్వైజర్లు, ఆయా మండలాల మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గోకుల్ పార్కును ప్రారంభించిన నగర మేయర్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రజల సందర్శనార్థం గోకుల్ పార్కును ఆధునీకరించామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఆర్కే బీచ్ లోని గోకుల్ పార్కును సుమారు రూ.30.50 లక్షలతో ఆధునీకరించిన పనులకు జీవిఎంసి కమిషనర్ పి రాజాబాబు, ఎంఎల్‌సి వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్‌తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఎంతోమంది భక్తులు బీచ్‌లో గోకుల్ పార్కులోని శ్రీ కృష్ణ మందిరాన్ని సందర్శిస్తారని వారికి సౌకర్యాల కల్పనకు గోకుల్ పార్కును సుమారు రూ.30.50 లక్షలతో పనులను ఆధునీకరించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు పిన్నింటి వరలక్ష్మి, పల్లా శ్రీను, కార్పొరేటర్ ఊరుకూటి నారాయణ రావు, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసి రావు, మాజీ అధ్యక్షులు భరణికానా రామారావు, ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజినీరు వేణు గోపాల్, కార్యనిర్వాహక ఇంజినీరు, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, సహాయక ఇంజినీరు, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, జిల్లా యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక బడి బస్సును ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-యలమంచిలి/రాంబిల్లి: యలమంచిలి నుండి దిమిలి వరకు ప్రత్యేక బడి బస్సు నడపాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు అనకాపల్లి జిల్లా ఆర్టీసీ డిపో కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రమణ మాట్లాడుతూ బడి బస్సు లేకపోవడం వల్ల దిమిలి గ్రామం నుండి పాఠశాలలకు, కళాశాలలకు వస్తున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తూ అధిక చార్జీల మోత వలన అనేక మంది విద్యార్థులు విద్యకు దూరమవు తున్నారన్నారు. తక్షణమే విద్యార్థులకు యలమంచిలి నుండి దిమిలి వరకు ప్రత్యేక బడి బస్సులు వరకు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బి.బాబ్జి, యలమంచిలి డివిజన్ కార్యదర్శి ఎం.బాలాజీ, ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మామిడి వృక్షాన్ని తొలగిస్తాం: ఎంపీడీఓ

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలోని కిలగాడ ఘాట్ వద్ద పాడేరు నుంచి జోలాపుట్టు వెళ్లే ఆర్ అండ్ బి ప్రధాన రహదారిలో భారీ మామిడి వృక్షం కూలిన విషయం తెలిసిందే. అయితే వృక్షం కొమ్మలు తొలగించినప్పటికీ చెట్టు మొదలు రహదారికి అడ్డంగా వుంది. నాలుగు నెలలు గడుస్తున్నా నేటికీ ఆర్‌అండ్ బి శాఖ అధికారులు స్పందించడం లేదని పత్రికల్లో వచ్చిన వరుస కథనాలకు ఎట్టకేలకు స్థానిక ఎంపీడీవో కె.కిరణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కిరణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ కిలగాడ పంచాయితీ పరిధిలో గల ఘాట్ మలుపు వద్ద మామిడి చెట్టు పడి రాకపోకలకు ఇబ్బందులుగా వుందని ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈని ఫోన్‌లో సంప్రదించానని చెట్టు మొదలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వృథాగా ఏలేరు నీరు

విశాలాంధ్ర - మాకవరపాలెం: అక్విడెక్టుకు రంధ్రాలు పడటంతో ఏలేరు నీరు వృథాగా పోతుంది. విశాఖ ప్రజల తాగునీరు, స్టీల్‌ప్లాంట్ అవసరాలకు ఏలేరు కాలువ ద్వారా నీటిని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే మండలంలోని లచ్చన్నపాలెం వద్ద సర్పానదిపై ఉన్న అక్విడెక్టుకు రంధ్రాలు పడి నిత్యం భారీగా నీరు లీకవుతుంది. నీరంతా సర్పానదిలోకి వృథాగా పోతుంది. అధికారులు స్పందించి అక్విడెక్టుకు మరమ్మత్తులు చేసి వృథాకు అడ్డుకట్ట వేయాలని వారు కోరుతున్నారు.

శివాలయాలు కిటకిట

విశాలాంధ్ర - మాడుగుల: కార్తీక మాసం పౌర్ణమి రెండవ సోమవారం సందర్భంగా శివాలయాలు కిటకిటలాడాయి. పవిత్రమైన రోజు కావడంతో భీమలింగేశ్వరస్వామి, స్వర్గ లింగేశ్వర స్వామి తదితర ఆలయాలలో భక్తులు వేకువజాము నుండి స్వామివారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉబ్బ లింగేశ్వర స్వామి గుడివద్ద టేకు తోటలోనూ పార్థసారథి గుడి వద్ద కొండపైన పిక్నిక్ సందడి నెలకొంది.

రాధాకృష్ణ ఉత్సవాలకు తరలివెళ్లిన యాదవులు

విశాలాంధ్ర - మల్కాపురం: రాధాకృష్ణ మహోత్సవాలకు పారిశ్రామిక ప్రాంత యాదవులు, యాదవ సంఘం నాయకులు సోమవారం తరలి వెళ్లారు. ఆర్కే బీచ్ వద్ద నిర్వహిస్తున్న రాధాకృష్ణ మహోత్సవాలు విజయవంతం చేయా లని జిల్లా యాదవ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు పారిశ్రామిక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున యాదవ సంఘం భారీ ఎత్తున యాదవ యువత ద్విచక్ర వాహనం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అల్లూరి, గంటందొర, మల్లుదొరలను స్మరించికుందాం
భారతీయ ఆదివాసుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గడుతూరి రామగోపాల్

విశాలాంధ్ర - సీలేరు: ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖపట్నం నగరానికి ఈ నెల 11, 12 తేదీలలో పర్యటనకు వస్తున్న సందర్భంగా తెలుగు జాతి పౌరుష ప్రతాపాలను ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు, గిరిజన స్వాతంత్ర సమరయోధులు గాం గంటందొర, గాం మల్లు దొరలను భావితరాలు స్మరించుకునేలా కార్యక్రమాలు చేపట్టాలని భారతీయ ఆదివాసుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గడుతూరి రామగోపాల్ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించిన కేంద్రీయ గిరిజన యూనివర్సిటీకి గాం మల్లుదొర పేరు పెట్టాలని, విశాఖపట్నం సాగరతీరంలో గిరిజన స్వాతంత్ర సమరయోధులు గాం గంటందొర, గాం మల్లుదొరల నిలువెత్తు విగ్రహాలు ఏర్పాటు చేయమని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని అదే విధంగా ఏదో ఒక అభివృద్ధి చిహ్నానికి అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాలని వీటిపై విశాఖపట్నం బహిరంగ సభలో ప్రకటించాలని కోరారు.

కామ్రేడ్ రమేష్ జీవితం ఉద్యమాలకు స్ఫూర్తి

విశాలాంధ్ర - ఆనందపురం: ఉద్యమాల స్ఫూర్తి కామ్రేడ్ సరిపిల్ల రమేష్ అని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు జి.రమణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని బొడ్డపాలెం రమేష్ భవనంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో 5వ వర్ధంతి వేడుకల సభ నిర్వహించారు. ముందుగా రమేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రమేష్ చిన్నతనం నుండి ఉద్యమాల స్ఫూర్తిగా పలు కార్మిక, కర్షక సంఘాలను ముందుండి నడిపించారన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి నాయకులు దల్లి రాంబాబు పలు ఉద్యమ, ప్రజా గేయాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు నాగరాణి, కె.ద్రాక్షాయిని, జి.సుమిత్ర, ముఠా కార్మికులు బి.శరత్చంద్ర, జె.వెంకటరావు, కె.రమణ, కె.శిరీష తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా పైల

విశాలాంధ్ర - రావికమతం: కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌గా ఎంపీపీ పైల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ పైల రాజుతో సహా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పరిశీలించారు. ఆసుపత్రి నూతన కమిటీ ఛైర్మన్‌గా ఎంపీపీ పైల రాజుతోపాటు, కన్వీనర్‌గా వైద్యాధికారి మని కుమారి, సభ్యులుగా మండల తహశీల్దార్ ఎంపీడీవోలను కొత్తకోట సర్పంచ్ కోన లోవరాజు, దొండపూడి సర్పంచ్ మరివాడ రాజులమ్మ డాక్టర్ రజినిలను అభివృద్ధి కమిటీగా నిర్ణయించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఫ్లోర్ లీడర్ పూడి దేవా, గొనాజి, గాలి రమణబాబు, పందల దేవ పాల్గొన్నారు.

అయ్యన్నకు టీడీపీ రాష్ట్ర నేతల సంఘీభావం

విశాలాంధ్ర - నర్సీపట్నం: అయ్యన్న అక్రమ అరెస్టులతో రాష్ట్రంలో ఉన్న టీడీపీ నాయకులతో పాటు వైసీపీ మినహాయించి అన్ని పార్టీల వారు అన్ని వర్గాల వారు వచ్చి ఆయనకి సంఘీభావం తెలుపుతున్నారు. అయ్యన్నకు, అయ్యన్న కుటుంబానికి ధైర్యం చెబుతున్నారు. ఈ తుగ్లక్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పలువురు వాపోతున్నారు. ఈ సందర్భంగా సోమవారం నర్సీపట్నంలో అయ్యన్నను మాజీ మంత్రి, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు కొల్లు రవీంద్ర పరామర్శించారు. అనంతరం ప్రభుత్వ తీరును విమర్శిస్తూ ప్రభుత్వం చేస్తున్నవన్నీ తప్పులే అని కోర్టులు తీర్పులిచ్చినా సీఎంకి సిగ్గులేదని, ఇరిగేషన్ ఈఈని భయపెట్టి ఫిర్యాదు ఇప్పించి, కేసు నమోదు చేయడం దారుణమన్నారు. చింతకాయల విజయ్, రాజేష్‌ల పేరు మీద ఇల్లుంటే అయ్యన్నను కావాలనే అరెస్టు చేస్తారా అని ప్రశ్నించారు. ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్, కైకలూరు టీ.డి.పి సీనియర్ నాయకులు బి.కే.ఎం నాని, శెట్టిబలిజ సాధికార కన్వీనర్ కూడిపూడి సత్తిబాబు, శ్రీశైన కన్వీనర్ పీ.వీ బాబు, నగరాల కన్వీనర్ మరుపిల్ల తిరుమలేష్, తెలుగు యువత అసెంబ్లీ కన్వీనర్ దావు నాగరాజు, తెదేపా బీసీ విభాగం రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడును ఎమ్మెల్సీ బుద్దా వెంకయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీష్, రాష్ట్ర బీసీ గవర కన్వీనర్ మళ్ల సురేంద్ర, చోడవరం ఇంచార్జి బత్తుల తాతయబాబు, వేగి పరమేశ్వరావు తదితరులు పాల్గొన్నారు. మాజీ గ్రంధాలయ చైర్మన్, బిజెపి నాయకులు తోట నగేష్ కూడా అయ్యన్నను పరామర్శించారు.

ఉద్యమ నేత రమేష్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర - అచ్యుతాపురం: ఉద్యమ నేత కామ్రేడ్ రమేష్ 5వ వర్ధంతి సందర్భంగా సీఐటీయూ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సోమవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు చేతుల మీదుగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రొంగలి రాము మాట్లాడుతూ కామ్రేడ్ ఎస్.రమేష్ కార్మికుల సమస్యలపై జిల్లాలో అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కూండ్రపు సోము నాయుడు, ఆటో యూనియన్ నాయకులు రాజు, అప్పలరాజు, కనకరాజు, నాయుడు, శంకర్ అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయండి
పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాద్

విశాలాంధ్ర - పెందుర్తి: విశాఖలో ఈనెల 11,12 తేదీల్లో జరగనున్న ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డిల పర్యటనను విజయవంతం చేయాలని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం రాంపురంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరి ధిలోని ముఖ్య నాయకులు, కార్య కర్తలతో వారు సమావేశమ య్యారు. విశాఖ నగరంలో ముఖ్యమైన అభివృద్ధి పనుల్లో పాల్గొ నను‌న్న ప్రధాని, ముఖ్యమంత్రి సభల్లో పాల్గొని, వారికి కృతజ్ఞతలు తెలియజేయాలని కోరారు. పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన ముఖ్యనాయుకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: జూనియర్ కళాశాల గేమ్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 4, 5 తేదీల్లో విశాఖపట్నం, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లాస్థాయి స్పోర్ట్స్, గేమ్స్ మీట్‌లో అండర్ 19 విభాగం కబడ్డీ పోటీలలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల జట్టు ప్రథమ స్థానం సంపాదించడమే కాకుండా, ఈ జట్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వి.రమ్యశ్రీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అలాగే త్రోబాల్‌లో షేక్ జుబేధా, టి.కుసుమ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైన విద్యార్థులను విద్యా సంస్థల అధినేతలు సిహెచ్‌వికె నరసింహారావు, సీహెచ్ విజయ్ ప్రకాష్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వివిఎస్ఎస్ భానుమూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు బాలరాజు, దుర్గబాబు తదితరులు అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

విశాలాంధ్ర - హుకుంపేట: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా ఆరోగ్యా శాఖ అదనపు వైద్యాధికారి, రాష్ట్రీయ బాలల సురక్ష కార్యక్రమం జిల్లా కో ఆర్డినేటర్ డా. లీలప్రసాద్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం బాలుర పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల వసతి గృహాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సమయంలో మధ్యాహ్న భోజనం మెనూ అమలు కాకపోవడం, ఉడికి ఉడకని అన్నం విద్యార్థులకు పెట్టడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన భోజన మెనూ సక్రమంగా అమలు చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఉన్న సమస్యలపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ విస్తరణ అధికారి గుల్లెలి సింహాద్రీ, సిబ్బంది కోడా మహేష్ పాల్గొన్నారు.

చంటి పిల్లలకు పాల డబ్బాలు పంపిణీ

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: మండలంలోని అరకు సంత బయలులో గల యూనిటీ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తల్లి కోల్పోయిన చంటి పిల్లలకు ఉచితంగా పాల డబ్బాలను సోమవారం పంపిణీ చేశారు. అనంతగిరి మండలం గుమ్మ పంచాయతీ కరివేసు గ్రామానికి చెందిన పాడి సోములమ్మ అనే బాలింత గత నెల 21న అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో చంటి పాపకు పాల డబ్బాలను అందించేందుకు గాను స్థానిక యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు ముందుకు వచ్చి పాప పెరిగేంతవరకు పాల డబ్బాలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర చేతులమీదుగా పాల డబ్బాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు నీలి నారాయణరావు, నీలి మేరీ జోష్, గిరిజన సంఘం నాయకులు పి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

నేడు సీఎం కప్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - యలమంచిలి: మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ బోదెపు గోవింద్ ఆధ్వర్యంలో సోమ వారం సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ మంగళవారం యలమంచిలి ప్రభుత్వ కళాశాల మైదానంలో రాష్ట్ర క్రీడా మంత్రిత్వ శాఖ శాప్ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన రాష్ట్ర పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరగనున్నట్లు తెలియజేశారు. కబడ్డి, క్రికెట్,వాలీబాల్, బ్యాడ్మిం టన్‌ల క్రీడాంశాల్లో యలమంచిలి నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి మండల స్థాయిలో ఎంపిక కాబడిన టీమ్స్ నియోజకవర్గ స్థాయిలో ఎంపిక కాబడిన టీమ్‌లకు, జోనల్, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు పోటీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన క్రీడాకారులు (యువతీ, యువకులు)వారి ఆదార్ కార్డు జిరాక్స్‌తో మంగళవారం ఉదయం 9.00 గంటలకు హాజరవ్వాలని తెలియజేశారు. ఈ సమావేశంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర,రమేష్, రాంబాబులు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలుకై పోరాటాలు ఉధృతం

విశాలాంధ్ర - అరకులోయ: కనీస వేతనం అమలుకై కార్మిక హక్కులు, చట్టాలు రక్షణకై కార్మికవర్గం ఐక్యపోరాటం చేయడమే కామ్రేడ్ యస్.రమేష్‌కి ఇచ్చే నిజమైన నివాళి అని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు పి.బాలదేవ్ అన్నారు. సీఐటీయు మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన మ్యూజియంలో మ్యూజియం యూనియన్ అధ్యక్షులు డి.రాజు అధ్యక్షతన సీఐటీయు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యస్.రమేష్ 5వ వర్ధంతి ఘనంగా జరిగింది. గిరిజన ప్రాంతంలో అనేక ఉద్యమాలకు రమేష్ ప్రాతినిధ్యం వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అప్పారావు, మ్యూజియం నాయకులు బురుంధ, లక్ష్మి, రంభ, రామారావు, రాంబాబు, ప్రశాంత్, ఆటో సంఘం నాయకులు హరి, షోప్ యూనిట్ నాయకులు దాసుబాబు, కృష్ణ, లలిత, పద్మ, కమందన్న తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మెరుగైన వైద్యం

విశాలాంధ్ర - కశింకోట: ఫ్యామిలీ ఫిజీషియన్‌తో మెరుగైన వైద్యం ఉపయోగం అని వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని తాళ్ళపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఫ్యామిలీ ఫిజీషియన్ శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లగిశెట్టి భవానీ గణేష్, గ్రామ కార్యదర్శి వెంకట లక్ష్మీ, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: హరిపాలెం గ్రామంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో భక్తులు వేకువ జాము నుండి భక్తి శ్రద్ధలతో ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఉపవాసాలు పూని, పిండి వంటలు చేతపట్టి, కోలాటాలతో, భారీ బాణాసంచాతో పుర వీధుల్లో ఘనంగా ఊరేగింపు నిర్వహించి రామాలయం వద్ద గౌరీ పరమేశ్వరులకు నైవేద్య ప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: స్థానిక 87వ వార్డులో రూ.కోటి 26 లక్షల 57 వేల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణానికి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ బోండా జగన్‌లు శంకుస్థాపన చేశారు. గాజువాక నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల నిర్మాణానికి వార్డులలో శరవేగంతో పనులు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైసీపీ ఇంచార్జ్ కోమటి శ్రీనివాసరావు, ఇ.ఇ. ప్రసాదబాబు, ఏ.ఇ తులసి, ఎన్నేటి రమణ, ప్రగడ గోవిందరాజు, బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, వద్లపూడి ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతో హక్కుల సాధన

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండల కేంద్రంలో గల జీసీసీ గోదాము సమీపంలో ఏఐటీయూసీ మండల యూనియన్ నాయకుడు బలరాం ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కళాసిల వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి పండు బాబు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పండు బాబు మాట్లాడుతూ ఐక్య ఉద్యమాలతోనే కార్మికులు హక్కులను సాధించుకోగలరని అన్నారు. స్థానిక జిసిసి గ్యాస్ గోదాము, సిమెంట్ షాపుల్లో పనిచేస్తున్న కార్మికులు ఏఐటీయూసీ సంఘంలో సోమవారం చేరారని తెలిపారు. కార్మికులందరూ ఐక్య ఉద్యమంతోనే ముందుకు సాగాలని అప్పుడే రానున్న రోజుల్లో కూలి రేట్లు పెంపుకై పోరాటం చేసేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిసిసి గోదాము మేస్త్రిలు కాంతారి పాపారావు, జి.మూర్తి, జి.సుబ్బారావు, పరుశురాం, గోవిందరావులతోపాటు 40 మంది కార్మికులు పాల్గొన్నారు.

పశువులకు లంపి చర్మ వ్యాధి నిరోధక టీకాలు

విశాలాంధ్ర - అనంతగిరి: మండలంలోని పినకోట పంచాయతీలో గల వాజంగి, రెడ్డిపాలెం, రాజకీయం, గుమ్మంతి గ్రామాల్లో గత రెండు రోజుల నుండి లంపి చర్మ వ్యాధి / ముద్దా చర్మ వ్యాధి నిరోధక టీకాలు విస్తృతంగా పశుసంవర్ధక శాఖ సహాయకుల ద్వారా వేస్తున్నట్టు కాశీపట్నం పశువైద్యాధికారి సాగరి గణేశ్వరరావు తెలిపారు. 112 పశువులకులకు లంపి చర్మ వ్యాధి నిరోధక టీకాలు, 230 మేకలకు చికిత్స చేసి నట్టల నివారణ మందులు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ వెటరినరీ ఆఫీసర్, గ్రామీణ పశువైద్యకేంద్రం, పినకోట, సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

సుడిదోమ నివారణకు సిఫార్సు చేసిన మందులే వాడాలి

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: సబ్ డివిజన్ పరిధిలో గల పొలాలలో సోమవారం ఇంచార్జ్ ఏడీఏ ఉమాదేవి సుడిదోమ ఉధృతిని పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తమ గ్రామాల్లో ఉన్న ఆర్బీకేలలో పనిచేస్తున్న వి ఎ ఎ లు సిఫార్సు చేసిన మందులను మాత్రమే పిచికారి చేయాలని సూచించారు. అనంతరం యలమంచిలి పట్టణంలో గల వ్యవసాయానికి సంబంధించిన పలు మందుల దుకాణాలను పరిశీలించారు. అనంతరం సుడిదోమ నివార ణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవుడు, రైతులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర - పరవాడ: గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కుటుంబ డాక్టర్ విధానాన్ని తీసుకువచ్చిందని ఎంపీపీ పైల వెంకటద్మలక్ష్మి అన్నారు. సోమవారం పరవాడ సంతబయలు వద్ద ఆమె కుటుంబ డాక్టర్ వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దూర ప్రాంతాలకు వెళ్లలేని వృద్ధులకు ఈ వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రంజిత్ రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, స్థానిక నాయకులు బండారు రామారావు, పోతల అప్పలనాయుడు, పైల హరీష్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తవ్వకాలు అరికట్టాలి

విశాలాంధ్ర - నర్సీపట్నం: నర్సీపట్నం మున్సిపల్ పరిధి బలిఘట్టంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీబ్రహ్మలింగేశ్వర స్వామి దేవస్థానం వద్ద గల శ్రీరాజరాజేశ్వరి పర్వత శ్రేణిపై అక్రమ తవ్వకాలను నివారించాలని నర్సీపట్నం ఆర్డీవో భవానిశంకర్‌కు భారతీయ జనతా పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ సంయోజక్ అడిగర్ల సతీష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు.

ఈ సందర్భంగా అడిగర్ల సతీష్ మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీరాజరాజేశ్వరి సమేత బ్రహ్మలింగేశ్వర స్వామి వారి దేవస్థానం సమీపంలో పూర్వం నుండి త్రిశూల పర్వతాలుగా పేరుగాంచిన కొండలను అక్రమంగా త్రవ్వి మట్టి రాయి, వృక్ష సంపదను అక్రమదారులు దోచుకుంటున్నారన్నారు. అక్రమ తవ్వకాలు జరగకుండా చూడాలని తవ్వకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు పూర్తి పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర టంపర్క అభియాన్ ప్రముఖ్ గాదె శ్రీనివాసరావు, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వెలగా జగన్నాథ్, నర్సీపట్నం రూరల్ మండలం అధ్యక్షుడు బోలెం శివ, కోశాధికారి నాగేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

భూ రీ సర్వే పనులు ప్రారంభం

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలో సూకూరు పంచాయతీ పరిధిలో గల బిరిసింగి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపడుతున్న మహాయజ్ఞం రీ సర్వే పనులను సోమవారం సర్పంచ్ ధనసాని సత్యవతి ప్రారంభించారు. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్షణ పథకం వల్ల రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు ప్రభుత్వం జారీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ రాజేశ్వరి, వైసీపీ నాయకులు మురళి, సచివాలయం సర్వేయర్ బాలరాజు, మండల సర్వేయర్లు శ్రీనివాస్, కృష్ణ పాల్గొన్నారు.

కార్మిక నేతకు ఘన నివాళి

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో సోమవారం నక్కపల్లి సిఐటియు కార్యాలయం వద్ద కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ ఎస్.రమేష్ 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళలర్పించారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన యోధుడు ఎస్.రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మనబాల రాజేష్, దండు బాబు, వీరన్న, పలువురు మహిళ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అదుపులో పేకాటరాయుళ్ళు

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో సోమవారంనక్కపల్లి యస్ఐ జి.శిరీష తన సిబ్బందితో చినదొడ్డిగల్లు గ్రామ సమీపంలో జరుగుతుందనే సమాచారం రావటంతో పేకాట శిబిరంపై దాడి చేసి 6 గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 1,35,150/-లు నగదు స్వాధీనం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎమ్మెల్యే పాల్గుణను కలిసిన వాయు పుత్ర మోటార్ యూనియన్ నాయకులు

విశాలాంధ్ర - అరకులోయ: అరకులోయ శాసనసభ్యులు చెట్టి పాల్గుణను అరకులోయ వాయుపుత్ర మోటార్ యూనియన్ నూతన అధ్యక్షుడు పాంగి నాగార్జున, మోటార్ యూనియన్ సభ్యులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నూతనంగా ఎన్నికైన వాయుపుత్ర మోటార్ యూనియన్ అధ్యక్షులు పాంగి నాగార్జున, కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. యూనియన్ కార్యాలయానికి స్థలం కేటాయించాలని కోరారు. స్థలం కేటాయించి భవన నిర్మాణానికి తన వంతు సాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు షేక్ యాసిన్, జన్నీ రాము, బషీర్, షరీఫ్, సాంబ, రాము, తిరుపతి, లోకేష్, వెంకటేష్, సురేష్, రాజేష్, మొహిద్దీన్, రహీమ్, శివ, సంజీవి, చిట్టి, సహదేవ్ పాల్గొన్నారు.

బీచ్ రోడ్‌లో ఘనంగా రాధాకృష్ణుల ఉత్సవం

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఆర్కే బీచ్ గోకుల్ పార్కులో సోమవారం రాధాకృష్ణుల మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని శ్రీ కృష్ణ భగవానుడు స్వామిని దర్శించి పూజించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున, ఎంపీ జీవీఎల్ నరసింహారావు, శాసన మండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, నగర మేయర్ గొల గాని హరి వెంకట కుమారి, గొలగాని శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, పిన్నింటి వరలక్ష్మి, జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు, మాజీ అధ్యక్షులు భరణికాన రామారావు, ప్రధాన కార్యదర్శి మొల్లి అప్పారావు, 29 వార్డు కార్పొరేటర్ ఊరుకూటి నారాయణరావు, గొంప చంద్రమౌళి, రవి కుమార్ ప్రముఖులు పాల్గొన్నారు.

కార్మికుల హృదయాల్లో కామ్రేడ్ రమేష్‌కు సుస్థిర స్థానం

విశాలాంధ్ర -రాంబిల్లి: కార్మికనేత కామ్రేడ్ ఎస్.రమేష్ 5వ వర్ధంతి కార్యక్రమంలో మండల కేంద్రం రాంబిల్లిలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జి.దేముడు నాయుడు మాట్లాడుతూ కార్మిక సంక్షేమానికి రాజీలేని పోరాటాలు చేసి కార్మికుల హృదయాల్లో రమేష్ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు బద్ది భాస్కరరావు, సిహెచ్ గంగరాజు, ఎస్. నారాయణరావు, సిహెచ్ నూకన్నా, కాశి, శివాజీ, నాగబాబు, అప్పలరాజు, ఎర్రయ్య, నూకరాజు తదితరులు ఉన్నారు.

హయగ్రీవ నిర్మాణ పనులు ఆపండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: హయగ్రీవ నిర్మాణ పనులు ఆపాలని, ఏయూలోని పచ్చని చెట్ల నరికివేత అన్యాయమని, ప్రభుత్వ సచివాలయాల్లో వైసిపి ఎమ్మెల్సీ ఓట్ల ప్రచారం ఆపించి చర్యలు తీసుకోవాలని 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ జీవీఎంసి కమిషనర్ పి.రాజబాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా మూర్తి యాదవ్ పై మూడు అంశాలపై కమిషనర్ రాజబాబుకు వినతిపత్రం అందజేసి వివరించారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ అనాథలు, నిరాశ్రయుల షెల్టర్ల కోసం రూ.500 కోట్లు విలువ గల పన్నెండున్నర ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని "హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్"కు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, సకాలంలో ఆ భూములను "హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్" వినియోగించలేదు కాబట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఆ భూములలో జరుగుతున్న నిర్మాణ పనులను నిలిపివేసి, ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నివేదిక ఇవ్వడం, దాని ఆధారంగా హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. స్పందించిన హైకోర్టు మూడు వారాల్లో ప్రభుత్వం తరఫున జిల్లా కలెక్టర్, కమిషనర్, హయగ్రీవ తరఫున కౌంటర్ పిటిషన్ దాఖలు చేయమని చెప్పడం జరిగిందన్నారు. అయినప్పటికీ చట్ట విరుద్ధంగా, 20 మిషన్లతో రాత్రి పగలు ఆ భూమిలో జీవీఎంసీ అనుమతులు లేకుండా అనధికారిక పనులు జరుగుతున్నాయని, తక్షణమే పనులు నిలిపివేసి, అప్లై చేసిన ప్లాన్‌ను తిరస్కరించాలని కమిషనర్‌ను కోరామన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో వార్డు జనసేన నాయకులు పోతున వెంకటప్రసాద్, బోగుల శ్రీనివాస పట్నాయక్, కళ, తదితరులు ఉన్నారు.

చొంపి-కొత్తవలసకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - అరకులోయ: చొంపి- కొత్తవలసకు తారు రోడ్డు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కోర్రా రఘురాం డిమాండ్ చేశారు. అరకులోయ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు సోమవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘు రాం మాట్లాడుతూ చొంపి, మాడగడ, బస్కి, శిరగం నాలుగు పంచాయతీ గ్రామాలకు వెళ్ళు రహదారిని ఆనుకొని ఉన్న చొంపి బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని నూతన బ్రిడ్జి నిర్మాణము తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్కి నుండి అరకులోయ వరకు రహదారి సౌకర్యం చాలా అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. ఈనెల 10వ తేదీన చొంపి నుండి అరకు వరకు పాద యాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డుంబ్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తేడా బారికి భీమారావు, కాంగ్రెస్ నాయకులు జంపరంగి వెంకట్ బాబు, జి.మధు, నాయుడు, లంకే సింహాచలం, బి.జగనాథం, కే.గాసి, కె.పొట్టి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

ఐటీడీఏ పీఓ రోణంకి గోపాలక్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: అర్హత కలిగిన ప్రతీ లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రాజెక్టు రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. పథకాల అమలులో వైఫల్యాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డులు, రైస్ కార్డులలో ఉన్న లోపాలను సవరించి పథకాలు అందే విధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరికి కల్పించాలన్నారు. అటవీ హక్కులున్న లబ్దిదారులకు 150 కల్పించాలన్నారు. లబ్దిదారులు బ్యాంకు ఖాతాలకు పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్ ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్‌బిఎస్ నంద్, జిల్లా విద్యా శాఖాధికారి డా. పి.రమేష్, పాడేరు, జి.మాడుగుల, ముంచింగిపుట్టు తహశీల్దారులు, పిఎంయు అధికారులు పి.ఐ.ఓ, ఏపీఐఓ మల్లిఖార్జున, నేచర్, లిటెక్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

టూరిజం అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

విశాలాంధ్ర - పాడేరు: పర్యాటక ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశిం చారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మంది రంలో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లా డారు. వంజంగి, కొత్తపల్లి జలపాతం, చెరువుల వేనం, కొత్తవలస, తాజంగి పర్యాటక ప్రాంతాలలో జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. చెరువుల వెనం బ్లాస్టింగ్ పనులు పూర్తి చేసి రహదారి పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, విద్యుత్ దీపాల ఏర్పాటు పనులు వేగంగా జరగాలన్నారు. వంజంగి, కొత్తపల్లి జలపాతం పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఓలు వివిఎస్ ప్రభాకర రావు, ఎం.వేంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమశాఖ ఇఇ డివిఆర్ఎం రాజు, డిఇఇలు, మ్యూజియం మేనేజర్ మురళి, డిఇలు, ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

మురుగుతో పొంచి వున్న ప్రమాదం

విశాలాంధ్ర - మధురవాడ: మురుగు దొడ్ల వ్యర్థాలతో కూడిన వాడుకను జలాలు పట్టించుకొనే వారు కరువై మడుగులుగా మారి మురిగి పోతూ ఏ క్షణాన అంటురోగాలకు గురి చేస్తుందో నన్న భయాందోళనకు గురి చేస్తున్న పరిస్థితి జీవీఎంసీ 7వ వార్డు మొగదారమ్మ కోలనీలో నెలకొంది. మధురవాడ ఆర్టీసీ బస్ డిపో దారి ఎలా మొగదారమ్మ గుడి ఎదురుగా రాష్ట్ర గృహనిర్మాణ మండలి పేదల కోసం నిర్మించిన గృహసముదాయంలో అధికారులు నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈ గృహసముదాయాలలో మురుగు వ్యవస్థ లోపం, బ్లాకులో వెనుక కాలువలు నిర్మించక పోవటంతో పాటు, సెప్టీ బ్యాంకులకు ఔట్లెట్లు లేకపోవటంతో 13,14,15 బ్లాకుల వెనుక వైపు,5,6 బ్లాకుల ముద్రించి ఈ మురుగు మురుగు మడుగులు ఏర్పడి మురిగి పోయి ఆయా బ్లాకు వారితో పాటు ఆ కోలనీ వాసులను అంటురోగాలు భయానికి గురి చేస్తుంది. ఈ విషయం అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళగా వారు తాత్కాలిక చర్యలుగా అప్పుడప్పుడు ఆ మురుగు మడుగులపై క్రిమి సంహారక మందులు పిచకారీ చేయించడమే తప్ప కాలువలు, ఔట్లెట్లు ఏర్పాటు చేయటం లేదు.తమ కోలనీని గడప గడపకు కార్యక్రమంలో గాని,లేదా మేయర్ ,మహా కమీషపర్ అధికార బృందంతో పర్యటిస్తే తప్ప తమ సమస్య పరిష్కారం కాదని కోలనీవాసులు పేర్కొంటున్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర - యలమంచిలి రూరల్: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పక్కా సమాచారం మేరకు శనివారం దాడి చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సోమవారం తెలియజేశారు. మండలంలో పులపర్తి గ్రామానికి చెందిన ఒక వ్యాపారి తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 3,250 కేజీల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచినట్లు వచ్చిన పక్కా సమాచారం మేరకు పట్టుకున్నారు. 6 ఎ కేసు నమోదు చేసి, తదుపరి ఉత్తర్వులు ప్రకారం స్థానిక ఎమ్ ఎల్ ఎస్ పాయింట్‌లో భద్రపరిచి రశీదు తీసుకున్నట్లు తెలిపారు. ఆర్ ఐ విష్ణు, విజిలెన్స్ అధికారులు ఉన్నారు.

మజ్జివలసలో 104 వైద్యశిబిరం

విశాలాంధ్ర - హుకుంపేట: మండలంలోని మజ్జివలస గ్రామంలోని 104 సిబ్బంది వైద్యాధికారి ప్రసాద్ అద్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించి గర్భిణీలకు, బాలింతలకు బరువు బిపి తనిఖీలు చేసి మందులు అందజేసారు. గ్రామంలో ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ సదానందం, ఎంపిహెచ్ఓ సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైర విహారం

విశాలాంధ్ర - సీలేరు: సీలేరులో పిచ్చి కుక్క ఒకే రోజు ఎనిమిది మందిని గాయపర్చింది. సోమవారం ఒకే పిచ్చి కుక్క మూడు నాలుగు గంటల వ్యవధిలో సీలేరు పరిసరాల్లో రోడ్లపై ఆడుకుంటున్న పిల్లలను, పనులపై వెళుతున్న వారిని వెంబడించి తీ (వ ం గా గాయపర్చింది. స్థానిక దుర్గావీధి, అల్లూరి వీధి టిఆర్‌సి క్యాంపులతో పాటు వలసగెడ్డ, వలసగెడ్డ కాలనీ, వలసగెడ్డ కొత్తూరులలో ఒకే పిచ్చి కుక్క స్వైర్యవిహారం చేసి ఎనిమిది మందిని గాయపర్చడంతో స్థానికులు కర్రలతో కొట్టి హతమార్చడంతో ఊపిరి పీల్చుకున్నారు.

భక్తులతో కిటకిట లాడిన శైవ క్షేత్రాలు

విశాలాంధ్ర -సింహాచలం: :శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవిని పెళ్లాడింది ఈ మాసంలోనే..సత్యనారాయణ స్వామి, కేదారేశ్వరి వ్రతాలను ఆచరించేదీ ఈ మాసంలోనే..వనభోజనాలు, ఆలయాల సందర్శన, దీపారాధనలు, దైవ దర్శనాలు ..యావన్మంది భక్తులూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గడిపేదీ ఈ మాసంలోనే. కార్తీక పౌర్ణమి, రెండవ సోమవారం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరా హలక్ష్మీనృసింహ స్వామివారి క్షేత్ర పాలకులైన బాల త్రిపురాంతకం స్వామీ, కాశీవిశ్వేశర స్వామివారి ఆలయాలతో పాటు వివిధ ప్రాంతాల్లో ఉన్న శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మార్మోగాయి. అదేవిధంగా సాయంత్రం జ్వాలా తోరణ మహోత్సవం నయనానందంగా జరిగింది. కార్తీక మాసానికి ఓ విశిష్టమైన స్థానం ఉంది. మనిషి తనలో ఉన్న అహాన్ని తగ్గించుకోవడం.. మనుషులు, వస్తువులు, ప్రాంతాల మీద వ్యామోహాన్ని తగ్గించు కోవడం. ధర్మాన్ని ఆచరించి, ప్రతిఫలాన్ని ఆశించకపోవడం వంటి మనిషికి ఉపయోగపడే ఎన్నో మంచి లక్షలాణలను ఉద్బోధిస్తోంది. ఆ మంచిని ప్రబోధాలను విని ఊరుకోకుండా.. ఆచరణలో పెట్టేందుకు ప్రయత్నించాలని పండితులు చెబుతున్నారు.

మల్కాపురం: కార్తీక పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొన్న సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ సోమవారం పారిశ్రామిక ప్రాంత పరిధి 40వ వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో షిప్ యార్డ్ కాలనీలో గల శివాలయమును దర్శించుకొని, ఆయన స్థానిక శ్రీను పంతులు పరివేక్షణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం షిప్పియార్డర్ న్యూ కాలనీలో ఒడియా ఉత్సవ సేవా సంఘం వారి ఆహ్వానం మేరకు ఒడిషా సాంప్రదాయ కార్తీక పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, చంటిబాబు,బాలు, సత్యనారాయణ, అశోక్, గోపాల్, వర్మ, తాతబాబు, ప్రసాదు, సత్యనారాయణ రాజు గోవింద, మూర్తి, సురేష్, స్పందన బాబురావు, షిప్యాడ్ కార్మికులు ఒడియా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రావికమతం: కొత్తకోట పరిసర ప్రాంతాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన శివకేశవుల ఆలయంలో కార్తీక మాసం ద్వితీయ సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకొని తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తుల రద్దీకి తగ్గట్టుగా ఆలయ నిర్వాహకులు గుమ్ముడు దొరబాబు, శీలం శంకర్రావుతో పాటు పలువురు పాల్గొని ఆలయ పాలకమండలి వారు వాహనాల పార్కింగ్, క్యూలైన్లు, గోపూజ, తాగునీటి సదుపాయంతో పాటు ప్రసాదం వితరణ ఏర్పాటు చేశారు.

పాయకరావుపేట: కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని పలు శివాలయాలు భక్తులతో, శివనామస్మరణలతో కిటకిటలాడాయి. మండలం లోని గోపాలపట్నం పంచాయతీ పెద్ది రాజుపాలెం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఎంతో మహిమగల విశ్వేశ్వరుని దర్శించుకుని అభిషేకాలు చేశారు. ఆలయ ప్రాంగణంలో కార్తిక దీపాలు వెలిగించారు. కార్తీక పౌర్ణమి నాడు స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పిసిసి సభ్యులు జగతా శ్రీనివాస్ తెలిపారు.

నాతవరం: నాతవరం మండలంలో చమ్మచంత ఉత్తర వాహిని వద్ద కొలువుదీరిన విశ్వేశ్వరి అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం ఆపై సోమవారం కావడంతో భక్తులు ఉత్తర వాహి నిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించు కున్నారు. కార్తీక సోమవారం పురస్కరి ంచుకొని ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. స్వామివారికి భక్తులు మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు శర్మ ప్రతిభక్తునకు గోత్రనామాలతో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందించారు.

కె. కోటపాడు : కార్తీక మాసం రెండవ సోమవారం మరియు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని భీమలింగేశ్వర ఆలయం తో పాటు ఏ. కోడూరు, ఆర్లి, ఆనందపురం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. చంద్రయ్యపేట గ్రామంలో వెలసియున్న స్వయంభూ శివాలయంలో పురోహితులు గంప వరహాలు, కవికొండల సూర్య ప్రకాష్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సబ్బవరపు అప్పలనాయుడు టీచర్, సబ్బవరపు రాము నాయుడు (మాజీ ఎంపీపీ) ల ఆధ్వర్యంలో కార్తీక మాసంలో ప్రతి సోమవారం అన్న సమారాధన నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఏకాదశి రోజుల్లో కూడా విశేష పూజలు, అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ అంతా కలిసికట్టుగా సేవలు అందిస్తున్నారని అప్పలనాయుడు టీచర్ తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో గవిరెడ్డి అర్జున, సబ్బవరపు ముత్యాలు నాయుడు, సూర్యనారాయణ, వెంకు నాయుడు, కన్నం నాయుడు, బండారు బంగారు నాయుడు, సిరికి దేముడు బాబు, కర్రి కృష్ణ, సబ్బవరపు వెంకటరావు మరియు గ్రామస్తులు సహాయ సహకారాలతో ఈ కార్తీకమాస పూజలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు.